బకాయిలు చెల్లించాలని స్కూల్ స్వీపర్ల ధర్నా

ప్రజాశక్తి - పెనుగొండ

ధర్నా చేస్తున్న స్కూల్ స్వీపర్లు

నాలుగు నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్కూల్ స్వీపర్లు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ జి.అనితకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం నుంచి నేటి వరకూ వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. తక్షణం వేతనాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, షేక్ పాదుషా, మాదాసు నాగేశ్వరరావు, స్కూల్ స్వీపర్లు పాల్గొన్నారు.

'నామినేటెడ్' నిరీక్షణ..!

పదవులపై నేతల ఆశలు

మార్కెటింగ్, దేవాదాయశాఖ పదవులపై కన్ను

రెండు జిల్లాల్లో 19 మార్కెటింగ్, 1700కుపైగా దేవాలయ కమిటీ పదవులు

రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులకు జిల్లా నుంచి పెద్దఎత్తున దరఖాస్తులు

పదవుల పంపిణీ తర్వాత కూటమిలో విభేదాలు బయటపడే అవకాశం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

నామినేటెడ్ పదవుల కోసం నాయకులు నిరీక్షిస్తున్నారు. ప్రభుత్వం నామినేటెడ్ పదవులకు ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా అంటూ అంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. నామినేటెడ్ పదవుల కోసం నాయకుల నుంచి పెద్దఎత్తున దరఖాస్తులు ఎంఎల్ఎలు, ఎంపీల వద్దకు చేరాయి. రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవుల కోసం సైతం ఉమ్మడి జిల్లా నుంచి పెద్దఎత్తున దరఖాస్తులు అధినాయకత్వం వద్దకు చేరినట్లు చెబుతున్నారు. ముఖ్యంగా జిల్లాలో మార్కెటింగ్, దేవాదాయశాఖ పదవులతోపాటు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులు దక్కించుకునేందుకు నాయకులు పెద్దఎత్తున పావులు కదుపుతున్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 19 మార్కెట్ కమిటీలు ఉన్నాయి. వీటిలో ఏలూరులో తొమ్మిది, పశ్చిమగోదావరి జిల్లాలో పది ఉన్నాయి. ఒక్కో కమిటీలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులతోపాటు 12 మంది సభ్యులు ఉంటారు. ఈ పదవుల కోసం పెద్దఎత్తున పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. ఒక్కో పదవికి పదుల సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్లు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా లెక్కలు చూస్తే 1724 ఆలయాలు ఉన్నాయి. రూ.రెండు లక్షల్లోపు ఆదాయం వచ్చే ఆలయ కమిటీలకు ఐదుగురు సభ్యులతో కమిటీలు, రూ.రెండు నుంచి రూ.25 లక్షల్లోపు ఆదాయం వచ్చే కమిటీలకు ఏడుగురు సభ్యుల కమిటీలు, రూ.25 లక్షలు పైబడి ఆదాయం ఉన్న ఆలయాలకు తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఉంటాయి. ఈ కమిటీల్లో పదవుల కోసం పెద్దఎత్తున నాయకులు పోటీ పడుతున్నారు. తొలుత ఏదో నామినేటెడ్ పదవి పొందితే భవిష్యత్తులో పెద్ద పదవులకు అవకాశం ఉంటుందని అంతా ఆలోచన చేస్తున్నారు. సహకార సంఘాల్లో పదవులపై ఆశలు పెట్టుకున్నప్పటికీ ప్రస్తుతానికి బ్రేక్ పడింది. ప్రభుత్వం సహకార సంఘాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. డిసెంబర్ తర్వాత సహకార సంఘాలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం లేదు. ఇప్పటికే గ్రామాల్లోని నీటిసంఘాలకు సంబంధించి టిడిపి, జనసేన మధ్య పదవుల పంపకాలు పూర్తయ్యాయి. ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇస్తే మార్కెట్, దేవాదాయ కమిటీల పదవులు కూడా భర్తీ అయ్యే అవకాశం ఉంటుంది. నామినేటెడ్ పదవులకు సంబంధించి కూటమిలోని పార్టీలకు సమప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీంతో అత్యధిక పదవులు టిడిపికి దక్కగా తర్వాత స్థానం జనసేనకు దక్కనుంది. గత వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిన నాయకులకు నామినేటెడ్ పదవుల్లో తొలి ప్రాధాన్యతివ్వాలని టిడిపి అధినాయకత్వం ఇప్పటికే ఎంఎల్ఎలకు సంకేతాలు పంపినట్లు తెలుస్తోంది. పని చేసిన నాయకులకే ఈసారి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని పార్టీలు ఆలోచన చేస్తుండటంతో ఎవరికి పదవులు దక్కుతాయోననే చర్చ నడుస్తోంది. పదవుల పంపకాలపై నియోజకవర్గాల్లో టిడిపి, జనసే, బిజెపి మధ్య కొంత విభేదాలు నెలకొన్నట్లు చెబుతున్నారు. పదవుల భర్తీ తర్వాత కూటమి నేతల నడుమ విభేదాలు బయటపడే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది.

రాష్ట్రస్థాయి పదవులపై ఆశలు

రాష్ట్రస్థాయిలో దాదాపు 120 కార్పొరేషన్లు ఉన్నాయి. వీటిలో ఛైర్మన్, డైరెక్టర్ పదవులు ఉన్నాయి. ఈ పదవుల కోసం ఉమ్మడి జిల్లా నుంచి 147 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులు ఆరు వరకూ దక్కే అవకాశం ఉందని లెక్కలు వేస్తున్నారు. డైరెక్టర్ పదవులు పెద్దఎత్తున వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల కోసం పెద్దఎత్తున పోటీ ఉన్నట్లు సమాచారం. ఎవరికి పదవులు దక్కుతాయో వేచిచూడాలి.

సకాలంలో అర్జీలు పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ నాగరాణి

ప్రజల నుండి అందే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో 'మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి 186 అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు ఎంతో ఆశతో వస్తారని, ఆ అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మీకోసంలో ప్రజల నుండి అందిన అర్జీలను గడువు దాటకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, అర్జీదార్లకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే అర్జీలపై దృష్టి సారించాలన్నారు. కోర్టు ధిక్కరణ కేసుల్లో కౌంటర్లు ఫైల్ చేయాలని ఆదేశించారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా, గ్రామవార్డు సచివాలయ అధికారి డాక్టర్ కెసిహెచ్.అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేట్ ట్రిబ్యునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

దేశం గర్వించేలా 78వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న వేళ కేంద్ర ప్రభుత్వ పిలుపుమేరకు హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ జెండా ఎగురవేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో శ్రీ విజ్ఞాన వేదిక, హౌసింగ్ బోర్డు కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ పక్షోత్సవాల్లో భాగంగా నిర్వహించిన జెండా ర్యాలీలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆజాదీకా అమత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక హౌసింగ్ బోర్డ్ నుండి ప్రారంభమైన 400 మీటర్ల జాతీయ జెండాతో చేపట్టిన స్వాతంత్ర దినోత్సవ మహోత్సవ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తొలుత కాలనీలోనీ మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ నాగమణి, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కంతేటి వెంకటరాజు, అధ్యక్ష, కార్యదర్శులు సరిపిడకల రామారావు, జానపాటి మధుసూదన్ రావ, అసోసియేషన్ నాయకులు అల్లం రమేష్, కుక్కల బాల, సిహెచ్ సత్యనారాయణ, ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

50 శాతం సబ్సిడీతో రైతులకు టార్పాలిన్లు

ధాన్యం చెక్కుల పంపిణీలో పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, సిటీ

మాట్లాడుతున్న రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్

రైతులకు 50 శాతం సబ్సిడీతో టార్పాలిన్లు అందిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే ఉచితంగా చెల్లించే ఆలోచన చేస్తుందన్నారు. గత ప్రభుత్వం రైతులను సంక్షోభంలోకి నెట్టేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సిఆర్ఆర్ కళాశాల ఆడిటోరియంలో రైతులకు ధాన్యం చెక్కుల పంపిణీ ప్రక్రియను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బు చెల్లించలేదన్నారు. ఆ ప్రభుత్వం ఆర్థిక అరాచకాలకు బ్యాంకులు సైతం భయపడిపోయాయన్నారు. బ్యాంకులకు పౌర సరఫరాల సంస్థ చెల్లించాల్సిన బకాయిల్లో రూ.పది వేల కోట్లు 2025 మార్చి 31 నాటికి చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తామన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రూ.472 కోట్లు రైతులకు చెల్లింపులు జరిగాయన్నారు. ఇకపై రైతులు మిల్లర్లకు, దళారులకు, వ్యాపారవేత్తలకు భయపడాల్సిన పని లేదని మంత్రి తెలిపారు. ఇకపై రైతులకు అనుకూలమైన, సమీపంలోని మిల్లులకే ధాన్యం చేర్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ గత రబీలో రెండు లక్షలకుపైగా మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 17,496 మంది రైతుల నుండి కొనుగోలు చేశామన్నారు. గతంలో రూ.153 కోట్లు, ఇప్పుడు రూ.47.53 కోట్లు 2,116 మంది రైతుల వ్యక్తిగత ఖాతాలకు ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ ఎమ్‌డి వీరపాండ్యన్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, ఎంఎల్ఎలు కామినేని శ్రీనివాస్, బొలిశెట్టి శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణ (చంటి), సొంగా రోషన్‌కుమార్, చిర్రి బాలరాజు, పత్సమట్ల ధర్మరాజు, జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పౌర సరఫరాల శాఖాధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కళ్లాల్లోనే ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రికి రైతు వినతి

ఏలూరు అర్బన్: రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన విధానాన్ని రూపొందించాలని, కల్లాల్ల నుండే ధాన్యం కొనుగోలు చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. సోమవారం ధాన్యం బకాయి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్‌కు రైతుసంఘం జిల్లా నాయకులు వినతిపత్రం అందజేశారు. ధాన్యం కొనుగోలు సమస్యలను మంత్రికి వివరించారు. పంట పండించడం కంటే అమ్ముకోవడానికి రైతు ఎక్కువ కష్టపడాల్సి వస్తోందని తెలిపారు. సామూహిక కల్లాలు, గ్రామీణ ప్రాంతాల్లో పంట నిల్వ చేసుకునే షెడ్ల నిర్మాణం, టార్పాలిన్లు సబ్సిడీపై అందించాలని కోరారు. పంట సాగు చేస్తున్న కౌలు రైతుల పేర్లతోనే ధాన్యం కొనుగోలుచేయాలని కోరారు. రైతు నుండి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మిల్లులకు తరలించే బాధ్యత ప్రభుత్వ యంత్రాంగమే తీసుకోవాలన్నారు. ధాన్యం రవాణాకు రైతుల ఎడ్ల బండ్లను అనుమతించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

జిఒ 53 ప్రకారం పని సర్దుబాటు చేయాలి

డిఇఒకు ఫ్యాప్టో నేతల వినతి

ప్రజాశక్తి - భీమవరం

ఎంఇఒకు వినతి పత్రాన్ని అందిస్తున్న ఫ్యాప్టో నాయకులు

జిఒ నెం.53 ప్రకారం పని సర్దుబాటు చేయాలని ఫ్యాప్టో నేతలు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పని సర్దుబాటు ఉత్తర్వుల్లోని పలు అసంబద్ధాలపై స్థానిక కలెక్టరేట్లో డిఇఒకు సోమవారం వినతిపత్రం అందజేశారు. దీనిపై డిఇఒ స్పందించి ఉపాధ్యాయుల పని సర్దుబాటుపై జిల్లా ఫ్యాప్టోలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులతో డిఇఒ కార్యాలయంలోనే సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడారు. జిఒ.53 ప్రకారం పని సర్దుబాటు చేయాలని, పని సర్దుబాటులో సీనియర్లకు అవకాశం కల్పించాలన్నారు. సీనియార్టీలో ప్యానల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని, పని సర్దుబాటును మండల లేదా డివిజన్ స్థాయికి మాత్రమే పరిమితం చేయాలన్నారు. ఏ మేనేజ్‌మెంట్‌లో పని చేసే ఉపాధ్యాయులను ఆ మేనేజ్‌మెంట్‌లోనే సర్దుబాటు చేయాలని, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పోస్టులను రోల్‌తో సంబంధం లేకుండా అదనంగా అలాగే కొనసాగించాలన్నారు. ఉన్నత పాఠశాలలో పది సెక్షన్లు దాటిన సందర్భంలో రెండో హిందీ, రెండో పిఎస్ పోస్టులను కేటాయించాలన్నారు. అనంతరం డిఇఒ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల సూచనలన్నీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయరామరాజు, రామభద్రం, ఎస్‌టియు నాయకులు రామచంద్రరావు, సాయివర్మ, ఎపిటిఎఫ్ నాయకులు ప్రకాశం, నారాయణ, బిటిఎ నుంచి వెంకటేశ్వరరావు, డిటిఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, ఎపిటిఎఫ్-1938 నాయకులు రమణ, ఆర్‌యుపిపి నుంచి ప్రదీప్, అపస్ నాయకులు సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అవసరం

కెవిపిఎస్ తరగతుల ప్రారంభ సభలో

ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు

బిజెపి పాలనలో పెనుప్రమాదంలో రాజ్యాంగం

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి

ప్రజాశక్తి - భీమవరంటౌన్


అంబేద్కర్, మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నేతలు

కుల నిర్మూలన జరిగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర శిక్షణా తరగతులు సోమవారం స్థానిక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవనంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత సంఘ పతాకాన్ని కెవిపిఎస్ నాయకులు, మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్ ఆవిష్కరించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి గిరిజన సంఘం రాష్ట్ర నేత మంతెన సీతారాం, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, జిల్లా ఉపాధ్యక్షులు బి.బలరాం, మహిళా నాయకులు విజయ, అరుణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ముఖ్యఅతిథి ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశాభివృద్ధికి ఆటంకంగా మారిన కుల నిర్మూలన జరగాలన్నారు. పాలకులు కులాన్ని ఓటుబ్యాంకుగా మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటరానితనం, అణచివేత, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడే సంఘం కెవిపిఎస్ అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కులవివక్ష రూపాలను బహిరంగపరచి ప్రభుత్వాలను కదిలించిన ఘనత కెవిపిఎస్‌కు ఉందన్నారు. వర్గీకరణ అంశంపై అనుకూల, ప్రతికూల వాదనలు చేసేవారు ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని, చేసుకున్న వారికి ప్రభుత్వమే రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని బలహీనపర్చి పూర్తిగా నీరుగార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ రిజర్వేషన్లను తీసేయాలని బిజెపి చూస్తుందన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని బిజెపి ప్రయత్నిస్తుందని, దానిని కాపాడుకోవడానికి ఐక్యపోరాటాలకు ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.బలరాం మాట్లాడుతూ పుట్టినప్పటి నుంచి వివక్ష ఎదుర్కొనే దళితులు, ఆఖరిలో చనిపోయినప్పుడు కూడా కనీసం పూడ్చడానికి కనీసం భూమి లేక వివక్షను ఎదుర్కోవడం అంటే చాలా బాధాకరమన్నారు. ప్రతి దళిత కుటుంబం అభివృద్ధి చెందాలంటే భూమి కీలకమని, రాష్ట్రంలో పోగుబడి ఉన్న ప్రభుత్వ భూములను దళితులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గాతల జేమ్స్, ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎ.వీరయ్య, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్‌డి.ఆనంద్‌బాబు, రాష్ట్ర సహాయ కార్యదర్శులు బి.రఘురాం, జి.నటరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్, ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అసంబద్ధ పని సర్దుబాటు తగదు

ప్రజాశక్తి - కాళ్ల

కాళ్ల మండలం ప్రభుత్వ ఉపాధ్యాయుల, ఉపాధ్యాయ సంఘాల సూచనలను, వినతులను పట్టించుకోకుండా అసంబద్ధంగా సోమవారం చేయతలపెట్టిన వర్క్అడ్జస్టుమెంట్‌ను ఫ్యాప్టో తరపున బహిష్కరిస్తున్నట్లు ఎంఇఒకు లిఖితపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 117 జిఒను రద్దు చేస్తామని, ప్రతి తరగతికీ ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూస్తామని హామీలిచ్చిన ఈ ప్రభుత్వం నేడు అసంబద్ధంగా పని సర్దుబాటు చేయడం తగదని అన్నారు. ఈ సర్దుబాటు మండలస్థాయిలో జరిగితే ఉపయోగకరమని నాయకులు తెలిపారు. అంతేకాకుండా ప్రతినెలలోనూ ప్రమోషన్ ఇవ్వడం ద్వారా ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టుల కొరత తీర్చవచ్చున్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పట్టాభిరామయ్య, రామకృష్ణంరాజు, స్వామి, ఎస్‌టియు నాయకులు పాపారావు, వెంకినాయుడు, పిఆర్‌టియు నాయకులు కలికిమూర్తి, ఎన్‌టిఎ నాయకులు సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నరసాపురం: పని సర్దుబాటు విధానాన్ని నిరసిస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యాన నేతలు కౌన్సెలింగ్ బహిష్కరిస్తూ సోమవారం ఎంఇఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేత మార్కండేయులు మాట్లాడుతూ ఇప్పటికైనా ఉపాధ్యాయ సంఘాలు చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకొని సర్దుబాటు ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.బాలాకుమారి, పి.కృష్ణకుమారి, ఎన్.చంద్రకుమార్, కె.శ్రీనివాస్, ఎస్.అజయ్‌కుమార్, కె.మాణిక్యాలరావు, జగ్గరాజు, బి.రాంబాబు పాల్గొన్నారు.

తణుకు: జిఒ 117ను రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు మళ్లీ దాని ఆధారంగానే పని సర్దుబాటు చేపట్టడం దుర్మార్గమని ఫ్యాప్టో సమన్వయకర్త టిజె.జయకుమార్ ప్రభుత్వాన్ని విమర్శించారు. సోమవారం ఫ్యాప్టో ఆధ్వర్యాన పని సర్దుబాటును బహిష్కరించి స్థానిక ఎంఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఇఒ బిఎం.సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయకుమార్ మాట్లాడగా నాయకులు ఆర్.కర్నేలు, కట్టా అంజిబాబు, ఆర్.శ్రీనివాస్, కె.నాగరాజు, సురేష్, వి.నాగరాజు, జి.రవి, ఎం.దేవదత్త, కె.నరేష్, గోపాలకృష్ణ, ఆచార్యులు, ఆర్.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

మొగల్తూరు: ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో ఫ్యాప్టో ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకోవాలని ఆ సంఘ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నుండి ప్రారంభించిన సర్దుబాటు ప్రక్రియ బహిష్కరిస్తూ ఎంఇఒ శామ్యూల్‌జాన్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు సిహెచ్.కృష్ణమోహన్, సిహెచ్.శ్రీనివాస్, ఎన్.బుజ్జిబాబు, ఎస్‌కె.రహీం, ఎస్‌కె.జానీ, క్రాంతి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల్లో రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి

ప్రజాశక్తి - భీమవరం

భీమవరంలో జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి, స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సభ్యులు బి.గోపీమూర్తి డిమాండ్ చేశారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఎస్‌టిఎఫ్ఐ 25వ ఆవిర్భావ దినోత్సవం, యుటిఎఫ్ 50 వసంతాల స్వర్ణోత్సవ సంబరాలు సోమవారం నిర్వహించారు. ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని గోపీమూర్తి, యుటిఎఫ్ పతాకాన్ని ఆ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జివివి.రామానుజరావు ఆవిష్కరించారు. అనంతరం గోపీమూర్తి మాట్లాడుతూ జిఒ 117ను రద్దు చేసి ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని కోరారు. ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీషు మీడియంలు సమాంతరంగా కొనసాగించాలని, పదో తరగతి పరీక్షలు తెలుగు మీడియంలో కూడా రాసే అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు సిహెచ్.కుమారబాబ్జి, జి.రామకృష్ణంరాజు, డి.ఏసుబాబు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన చర్యలు చేపట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

పిల్లల్లో నులి పురుగుల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ పిల్లలు నులిపురుగుల కారణంగా అనేక రుగ్మతలకు లోనవుతున్నారన్నారు. ఈ మాత్రలను పిల్లలు తీసుకోవడం వల్ల పోషకాహార లోపం, రక్తహీనత, నీరసం ఉండవని, అలాగే శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడతాయని అన్నారు. ఈ నెల 24న జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమాన్ని జిల్లాలో పెద్దఎత్తున నిర్వహించాలన్నారు. ఒక ఏడాది వయస్సు నుండి 19 ఏళ్ల వయస్సు మధ్య కలిగిన వారికి తప్పనిసరిగా ఆల్బెండజోల్-400 మిల్లీగ్రాముల మాత్రను అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు, అంగన్వాడీ పిల్లలకు తప్పనిసరిగా ఇప్పించాలన్నారు. ఆల్బెండజోల్-400 మిల్లీగ్రాముల మాత్రలను ఈ నెల 17, 18, 19 తేదీల్లో పంపిణీ చేస్తామన్నారు. ఆయా తేదీల్లో అందుబాటులోని మిగిలిన వారికి 28న జరిగే మాప్-అప్ రోజున మాత్రల పంపిణీ చేపడతామని తెలిపారు. డిఎంహెచ్ఒ డాక్టర్ డి.మహేశ్వరరావు మాట్లాడుతూ రెండేళ్ల వయస్సు కలిగిన పిల్లలకు సగం టాబ్లెట్, పైబడి వయస్సు కలిగిన పిల్లలకు ఒక టాబ్లెట్ చొప్పున ఇవ్వాలన్నారు. వీటివల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని స్పష్టం చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు, జ్వరం, జలుబు ఉన్నవారికి ఇవ్వొద్దని సూచించారు. సుమారు 3.52 లక్షల టాబ్లెట్లు జిల్లాలో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ డి.మహేశ్వరరావు, డిసిహెచ్‌ఎస్ సూర్యనారాయణ, ఆర్‌బిఎస్‌కె జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ భావన, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి డాక్టర్ కెసిహెచ్.అప్పారావు, ఐసిడిఎస్ పీడీ బి.సుజాతరాణి, వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రపుడెక్క, తూడు తొలగింపులో నిర్లక్ష్యం

కౌలు రైతుల పేరున పంట నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్‌కు కౌలు రైతు సంఘం వినతి

ప్రజాశక్తి - భీమవరం

మురుగు కాలువల్లోని గుర్రపుడెక్క, తూడు, కిక్కీస తొలగింపులో అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్లు పూర్తి స్థాయిలో తొలగించకుండా కలుపుమందులు కొట్టి వదిలేస్తున్నారని, దీంతో కాలువల్లోని నీరు లాగే పరిస్థితి లేదని ఎపి కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు విమర్శించారు. కౌలు రైతుల పేరున పంటనమోదు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ నాగరాణికి కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో మురుగు కాలువల్లో చెత్త తొలగించేందుకు ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించిందన్నారు. అయితే సదరు కాంట్రాక్టర్లు తూడు, గుర్రపుడెక్క మనుషులతో తీయించకుండా కాలుపుమందు కొట్టి వదిలేస్తున్నారని, దీంతో ఆ చెత్తంతా వంతెనలు, లాకుల దగ్గరకు చేరి మేట వేస్తోందని తెలిపారు. ప్రస్తుతం సార్వా నాట్లు పూర్తవుతున్నాయని, ఇ పంట నమోదు కౌలురైతుల పేరున చేయకుండా భూయజమానులు అడ్డుకుని వారి పేరున చేయించుకుని ప్రభుత్వ రాయితీలు వారే పొందుతున్నారన్నారు. కౌలురైతుల పేరున పంటనమోదు చేసేలా వ్యవసాయ అధికారులకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరామన్నారు. కలెక్టర్ సమస్యపై వ్యవసాయ శాఖ జిల్లా అధికారి జెడ్. వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. వినతిపత్రం అందించిన వారిలో ఎన్.రామకృష్ణ, ఎం.ఏసు ఉన్నారు.

టోల్‌ఛార్జీల యోచన తగదని నిరసన

పాలకోడేరు:వాహనదారులపై టోల్‌ఛార్జీల భారం మోపాలనుకోవడం అత్యంత దారుణమని సిపిఎం మండల కార్యదర్శి శేషపు అక్రియ్య డిమాండ్ చేశారు. టోల్‌ఛార్జీల ప్రతిపాదన విరమించుకోవాలని కోరుతూ సోమవారం విస్సాకోడేరు సెంటర్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అక్రియ్య మాట్లాడుతూ ప్రజలు నిత్యావసరాల ధరల భారంతో సతమతమవుతుంటే కొత్తగా టోల్‌ట్యాక్స్ భారం మోపితే ధరలు మరింత పెరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కలిదిండి గోపాల్‌రాజు, ఆనంద్, సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆచంట ఎస్ఐగా వెంకటరమణ

ఆచంట:ఆచంట ఎస్ఐగా కట్టా వెంకటరమణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మొగల్తూరు మండలం నుంచి సాధారణ బదిలీల్లో భాగంగా ఆచంట వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ రాజకుమార్ తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐను పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

శ్రీనివాస్ రెడ్డి, రాజుకు పురస్కారాలు

పెనుమంట్ర:నెగ్గిపూడికి చెందిన సమాజ సేవకులు, జాతీయ అవార్డు గ్రహీత కర్రి మురళీశ్రీనివాస్ రెడ్డిని, జాతీయ, అంతర్జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సాకా రాజును మనం ఫౌండేషన్ ద్వారా ఎంపిక చేసి డాక్టర్ సాకా రాజుకు ఇంటర్నేషనల్ మనం బుక్ ఆఫ్ రికార్డ్ అంతర్జాతీయ అవార్డును, చలనచిత్రరంగానికి చెందిన ప్రముఖ గాయని శ్రేయ ఘోషల్ చేతుల మీదుగా త్రివర్ణ పతాకంతో అలంకరించిన తలపాగాతో కూడిన అవార్డును అందజేశారు. మురళి శ్రీనివాస్ రెడ్డికి, ప్రధాన శాస్త్రవేత్త మానుకొండ శ్రీనివాస్ చేతుల మీదుగా మదర్ థెరిస్సా జీవన సాఫల్య పురస్కారం అందజేశారు. శ్రీనివాస్ రెడ్డికి, రాజుకి ఈ అవార్డులు రావడం పట్ల బొడ్డు సులోచన విక్టర్ బాబు, మమత స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు కోరుకొండ జాన్, నక్కా నరేష్ కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రతిభా విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

భీమవరం టౌన్:విద్యార్థులు శ్రద్ధగా చదివి గ్రామానికి మంచి పేరు తేవాలని గ్రామ పెద్దలు గొట్టుముక్కల శివరాజు ఆకాంక్షించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చినఅమిరం వద్ద పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.అనూరాధ అధ్యక్షతన సోమవారం బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని అనూరాధ మాట్లాడుతూ శివరాజు ఆరేళ్ల నుంచి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. 2024 పది పరీక్షలలో అత్యధిక మార్కుల సాధించిన ఐదుగురు విద్యార్థులకు, 8, 9 తరగతులకు చెందిన మరో 10 మంది విద్యార్థులకు 50 వేల రూపాయల నగదు బహుమతిని విద్యాదాత గొట్టుముక్కల మురళీకృష్ణ రాజు సౌజన్యంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ సంధి సంజీవరెడ్డి, ఎస్.సుబ్బరాజు, ఉపాధ్యాయులు సిహెచ్.ప్రసాదరావు, పికిడి రాజలక్ష్మి పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలని ధర్నా

తాడేపల్లిగూడెం:ఏరియా ఆస్పత్రి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఇవ్వాల్సిన మూడు నెలల జీతం బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎఐటియుసి అనుబంధ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఏరియా ఆస్పత్రి వద్ద ధర్నా నిర్వహించారు. ఎఐటియుసి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి ఏరియా కమిటీ కార్యదర్శి మందలపర్తి హరీష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, ఏరియా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడారు. అనంతరం రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ ఎవిఆర్ఎస్.తాతారావుకు వినతిపత్రం అందజేశారు.

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలి

తాడేపల్లిగూడెం:పడాలలో ప్రభుత్వ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి లబ్ధిదారులకు ఇవ్వాలని తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ ఎస్సి, ఎస్టి విజిలెన్స్ మోనిటరింగ్ సభ్యుడు రొక్కాల నాగబుజ్జి సోమవారం తాడేపల్లిగూడెం ఇన్‌ఛార్జి రెవెన్యూ డివిజనల్ అధికారి బిఎస్.నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పడాలలో ఇటీవలే పౌర హక్కుల దినోత్సవం సమావేశంలో పడాల గ్రామస్తులు ప్రభుత్వం ఇచ్చే ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి వేరే స్థలం కేటాయించి అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారని తెలిపారు. గత కొంత కాలంగా పడాల గ్రామంలో ప్రభుత్వ స్థలాల సమస్య ఉందని, సమస్యను పరిష్కరించి లబ్ధిదారులకు ఇప్పించాలని ఆర్‌డిఒ నారాయణరెడ్డిని రొక్కాల నాగ బుజ్జి కోరారు.

ఘనంగా ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

పాలకొల్లు : స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించి ఉద్యమం నడిపిన ఏకైక విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ అని ఎస్‌టియు మాజీ నాయకులు పోడూరు ప్రతాప్‌రాజు, ఎస్‌టియు పాలకొల్లు పట్టణ కార్యదర్శి ఉదయ్ అన్నారు. ఎఐఎస్ఎఫ్ 89వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు పట్టణంలో ఎఐఎస్ఎఫ్ అధ్యక్షులు యామిని అధ్యక్షతన డిఎన్ఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా ప్రతాప్ రాజు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుందర్ మాట్లాడారు. నాయకులు కుమార్, లోకేష్, వీరేంద్ర కుమార్, కౌశిక్ పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేత

ఆచంట:విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వల్లూరు జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ నరసింహ అన్నారు. సోమవారం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో బాల్యమిత్ర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాథ విద్యార్థులకు ఆర్థిక సహాయంతో పాటు గత పదో తరగతి, ఇంటర్‌లో మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బాల్యమిత్ర సేవలో పౌష్టికాహారంలో భాగంగా బాదం పాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలకు లౌడ్ స్పీకర్ అందజేశారు. జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు.

ఇళ్లు నిర్మించుకున్న వారికి పట్టాలివ్వండి

వీరవాసరం:వీరవాసరం నారాయుడు చెరువు వద్ద ఇళ్లు కట్టుకుని నలభై సంవత్సరాల నుండి అక్కడే ఉంటున్న వారికి పట్టాలివ్వాలని సిపిఎం సోమవారం ప్రజా సమస్యల వేదికలో ఫిర్యాదు చేసింది. నారాయుడు చెరువు వద్ద సుమారు వంద కుటుంబాలు వివిధ సామాజిక తరగతులకు చెందిన వారు నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకూ ఎంతో మంది ప్రజాప్రతినిధులు మారినా, అధికారులు వచ్చినా ఇక్కడ పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని తెలిపారు. ఎవ్వరికీ ఆటంకంలేని ఈ ప్రాంతంలో పట్టాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు కోరారు. కొంత మందిలో నెలకొన్న తగాదాల వల్ల చేసిన ఫిర్యాదులు పరిగణలోకి తీసుకోవద్దని అధికారులను కోరారు.

తహశీల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు

నరసాపురం:నరసాపురం తహశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి.రాజరాజేశ్వరిని సోమవారం మండలంలోని రేషన్ డీలర్ల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి నాగదేవి, రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షుడు ఏసు, ఉపాధ్యక్షుడు బాబు, ట్రెజరర్ సర్వేశ్వరరావు ఉన్నారు.

విఆర్ఎల సంఘం మండల అధ్యక్షునిగా రాజు

నరసాపురం:నరసాపురం మండల విఆర్ఎల సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో సంఘం మండలాధ్యక్షుడిగా అమలాపురపు రాజు, ఉపాధ్యక్షుడిగా రాపాక వరప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా నాగులు, కార్యదర్శిగా పొన్నపల్లి వంశీ, కోశాధికారిగా సుబ్బలక్ష్మి ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు గణేష్ రావు, డివిజన్ అధ్యక్షుడు పాల్గొన్నారు.

సార్వత్రిక విద్య ద్వారా ముందుకు సాగాలి

పెనుమంట్ర:ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నడిచే దూర విద్యావిధానంలో పదో తరగతి, ఇంటర్లో ప్రవేశాలపై అవగాహన కలిగిస్తూ స్థానిక విద్యా శాఖ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ-2 ఉంగరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాల, బాలికలు ఎటువంటి విద్యార్హత లేకుండా నేరుగా టెన్త్ పరీక్ష రాయడానికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకూ పెనుమంట్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంగా పనిచేస్తుందని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

బుద్ధదేవ్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

ప్రజాశక్తి - తణుకు

నిస్వార్థ ప్రజా నేత, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతి కార్మిక, ఉద్యోగ, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వి.ప్రతాప్ అన్నారు. సిపిఎం వేల్పూరు గ్రామ కమిటీ సమావేశం స్థానిక ప్రజా సంఘాల భవనంలో కర్నాటపు నరసింహారావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ శ్రామిక ప్రజల శ్రేయస్సు కోసం బుద్ధదేవ్ తన యావత్ జీవితాన్ని ప్రజా ఉద్యమాలకు అంకితం చేశారన్నారు. సిపిఎం గ్రామ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు మాట్లాడుతూ యువజన నేతగా బెంగాల్ రాష్ట్రంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన బుద్ధదేవ్ గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలకు భూ పంపిణీ ద్వారానే సాధ్యమని భావించి అనేక ఉద్యమాలు చేపట్టారని వివరించారు. బుద్ధదేవ్ పీడిత ప్రజల కీలక సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో శ్రామిక వర్గ ఉద్యమాలను ఉధృతం చేయడం ద్వారానే బుద్ధదేవ్ ఆశించిన కార్మిక కర్షక కష్టజీవుల రాజ్యం సాధ్యమని, అవే ఆయనకు మనం అర్పించే నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖా కార్యదర్శులు సిపిఎం శాఖా కార్యదర్శులు వాసా వెంకటేశ్వరరావు, తిరునాదం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సూర్యనారాయణపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ధర్నా

ఉండి:ఉండి యానాదుల కాలనీలో రోడ్డు పక్కన సుమారు 40 సంవత్సరాల క్రితం ఇళ్లు నిర్మించుకుని నివాసముంటున్న యానాదులు కె.మావుళ్లమ్మ, కంది సీతమ్మ ఇళ్లను తొలగించాలని దౌర్జన్యానికి పాల్పడుతున్న ఇర్రింకి సూర్యనారాయణపై చర్యలు తీసుకుని వారికి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. ఈ మేరకు సోమవారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ రఘుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పంచాయతీ అధికారులకు, పోలీసు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. సందర్భంగా కోనాల భీమారావు, ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు మాట్లాడారు. ఎస్‌టి మహిళలను కులం పేరుతో దూషిస్తూ అసభ్యకరమైన పదజాలంతో బూతులు తిడుతూ దౌర్జన్యానికి ఒడిగడుతున్న ఇర్రింకి సూర్యనారాయణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, యానాది మహిళలకు రక్షణ కల్పించి తగు న్యాయం చేయాలని కోరారు. ధర్నాలో బాధిత మహిళలు కె.మావుళ్లమ్మ, కంది సీతమ్మ, సిపిఐ నాయకులు ఎం.సీతారాంప్రసాద్, సనపల శ్రీనివాస్, పి. గణపతి, దొమ్మేటి వెంకన్న పాల్గొన్నారు.

పార్కు పునర్నిర్మాణ పనులు వేగవంతం

ప్రజాశక్తి - ఉండి

ఉండి, ఆకివీడు రహదారిలో మెయిన్ రోడ్డును ఆనుకుని ఉన్న కలిదిండి రామచంద్ర రాజు జన్మభూమి పార్కు పునర్నిర్మాణ పనులను ఎంఎల్ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు ఆదేశాల మేరకు దాతల సహకారంతో అభివృద్ధి పనులను వేగవంతం చేసినట్లు టిడిపి నాయకులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు మాట్లాడుతూ జన్మభూమి నిధులతో మాజీ మంత్రి కలిదిండి రామచంద్రరాజు హయాంలో నిర్మించిన పార్కు గత ప్రభుత్వ పాలనలో ఆక్రమణలకు గురైందన్నారు. ఇటీవల ఈ ప్రాంతాన్ని పరిశీలించిన ఎంఎల్ఎ రఘు రామకృష్ణంరాజు పార్కు పునర్నిర్మాణ పనులకు ముందుకొచ్చారని తెలిపారు. ఈ పనులకు అయ్యే ఖర్చు దాతలు అందిస్తున్నారని వివరించారు. సుందరంగా తీర్చిదిద్దుతున్న పార్కును ఈ నెల 15వ తేదీన ప్రారంభించేందుకు ఎంఎల్ఎ కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు కాగిత బుజ్జి, కరిమెరక శ్రీనివాస్, గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ, తోట శ్రీరాములు, ఎడవల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వీరవాసరంలో తిరంగా యాత్ర

ప్రజాశక్తి - వీరవాసరం

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్‌ఘర్ తిరంగ అభియాన్‌లో భాగంగా సోమవారం వీరవాసరంలో తిరంగ యాత్ర నిర్వహించారు. అధికార కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యాత్రలో ఎంఆర్‌కె హైస్కూల్, విఐసి, లిటిల్‌బడ్స్, డిగ్రీ, డివైన్‌మెర్సీ, భారతీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంపిడిఒ కార్యాలయం నుండి ప్రారంభమైన యాత్ర గాంధీ బజార్ వరకూ సాగింది. ఈ సందర్భంగా పొడవాటి జాతీయ జెండాను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, టిడిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా రంగనాథన్ జయంతి

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ ఉద్యమకారులు, గణిత శాస్త్రజ్ఞుడు డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రంగినేడి సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పిల్లలందరూ గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానవంతులు కావాలన్నారు. కార్యక్రమంలో సుధీర్ మోహన్, సూర్యంబాబు, స్కూల్ హెచ్ఎం నాగలక్ష్మి, జీవన్ కుమార్, సురేష్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : దిరుసుమర్రు రోడ్డులోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎస్ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా జాతీయ లైబ్రేరియన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ కమలాకర్ ఎస్ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కమలాకర్ మాట్లాడారు. అనంతరం కళాశాల లైబ్రేరియన్ కెవిఆర్ ఆంజనేయులును సత్కరించారు. ఉత్తమ గ్రంథాలయ వినియోగదారులైన అధ్యాపకులకు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. బెస్ట్ లైబ్రరీ యూజర్స్‌ను ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి, లైబ్రేరియన్ కెవిఆర్.ఆంజనేయులు, అధ్యాపక అధ్యా పకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లు : ఎస్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి, గ్రంథాలయ ఇన్‌ఛార్జి టి.కృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ వివిసిహెచ్.రమేష్, ఇంగ్లీష్ అధ్యాపకులు జిడి.శ్రీనివాస్, బోటనీ అధ్యాపకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రతిఒక్కరూ పాటుపడాలి

ఆచంట:గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతిస్తూ రహదారులు, డ్రెయినేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలపై దృష్టి పెట్టి సత్వరమే పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి అన్నారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దిగుమర్తి సూర్యకుమారి అధ్యక్షతన గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులను ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ విధులు, బాధ్యతలు, పారుశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, చెత్త సేకరణ, తడి, పొడి చెత్త వేరు చేయడం తదితర విషయాలపై వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి తాళం శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెనుమంట్ర:గ్రామ పంచాయతీల అభివృద్ధికి సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు సంబంధిత అధికారులు అందించే శిక్షణ ఉపయోగ పడుతుందని ఎంపిపి కర్రి వెంకట నారాయణ (వాసు) రెడ్డి అన్నారు. మండల ప్రజా పరిషత్ సమావేశం హాల్లో మూడు రోజుల శిక్షణా తరగతుల్లో భాగంగా తొలి రోజు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. శిక్షణలో ఎంపిడిఒ పి.పద్మజ, మండలంలోని సర్పంచులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉండి : గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమైక్యంగా కృషి చేయాలని ఎంపిడిఒ ఎస్.రవీంద్ర తెలిపారు. ఉండి వెలుగు కార్యాలయంలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణా తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిడిఒ రవీంద్ర మాట్లాడారు. పాలనలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఇఒపిఆర్‌డి ఎం.రామకృష్ణారెడ్డి మాట్లాడారు.

వీరవాసరం :అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగితే సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవచ్చని జెడ్‌పిటిసి గుండా జయప్రకాష్ నాయుడు అన్నారు. సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణా తరగతులను వీరవాసరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ విజయసారథి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెడ్‌పిటిసి మాట్లాడుతూ పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ సూక్ష్మంగా పరిశీలిస్తున్నారన్నారు. వెంకటేష్, మురళీ, జార్జిప్రసాద్, మహాలక్ష్మి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే మండలంలో ఇరవై మూడు పంచాయితీలుంటే కేవలం పది మంది సర్పంచులు మాత్రమే శిక్షణా తరగతులకు రావడం గమనార్హం.

పెనుగొండ:మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేసి అగ్రభాగాన నిలపాలని ఎంపిడిఒ శ్రీనివాస్ దొర అన్నారు. సర్పంచులు, పంచాయతీ సెక్రటరీ శిక్షణ తరగతులను ఎంపిడిఒ ప్రారంభించారు. సర్పంచులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్లీన్ అండ్ గ్రీన్‌గా తణుకు: ఆరిమిల్లి

తణుకు : తణుకును క్లీన్ అండ్ గ్రీన్ పట్టణంగా నిలుపుకోవాలని, అందుకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎంఎల్ఎ రాధాకృష్ణ అధ్యక్షతన క్లీన్ అండ్ గ్రీన్ పోస్టర్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పారిశుధ్యం ఏవిధంగా ఉందో అనేది ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ప్రజలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దొమ్మేటి వెంకటసుధాకర్, రామకృష్ణ పాల్గొన్నారు.

20 ఫిర్యాదుల స్వీకరణ

నరసాపురం: ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్ అధికారులను ఆదేశించారు. నరసాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 20 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అమరజీవుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

ప్రజాశక్తి - ఆచంట

అమరవీరుల స్తూపం వద్ద నివాళు లర్పిస్తున్న సిపిఎం నాయకులు

త్యాగజీవుల ప్రజా పోరాటాల చరిత్రను అవలోకనం చేసుకుని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ పిలుపునిచ్చారు. అమరవీరులు ప్రేరేప మృత్యుంజయుడు, తాళ్ల బసవ మల్లయ్య వర్ధంతి సభను సోమవారం ఆచంటలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆచంట వేమవరం, పెనుమంచిలి, ఆచంట మార్కెట్, ఆచంట కచేరీ సెంటర్లోని మృత్యుంజయుడు, బసవ మల్లయ్య స్తూపం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ సిపిఎం జెండాలు ఆవిష్కరించారు. అమరజీవులైన దిగుపాటి ప్రకాశరావు, నార్గన నరసింహమూర్తి, పంది నరసింహమూర్తి స్తూపాల వద్ద సిపిఎం సీనియర్ నాయకులు టి.బుల్లబ్బాయి, సిర్రా నరసింహామూర్తి సిపిఎం జండాలు ఎగరవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెక్కంటి రామదాసు, కరుటూరి సత్యనారాయణ, వాసా రామ్మోహన్ రావు, వత్సవాయి భరద్వాజ, చిట్టూరి రామకృష్ణ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేతా గోపాలన్, జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రమజీవులు, కష్టజీవులు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందన్నారు. అమర జీవులు ఆచంట మండలంలో తుది శ్వాస విడిచే వరకూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేశారన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. నేడు దేశంలో మతోన్మాద కార్పొరేట్ రాజకీయ శక్తులు పేద, సామాన్య ప్రజానీకంపై మోయలేని భారాలు వేస్తున్నాయని విమర్శించారు. రైతులు, కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు ఉద్యోగ కార్మికులు చేతువృత్తులు, చిరు వ్యాపారులు, మహిళలు దళితులు, విద్యార్థులు, యువజనులకు నష్టం కలిగించే విధానాలపై రాజకీయ సమరశీల పోరాటాలు నిర్వహించడంలో సిపిఎం అగ్రభాగంగా ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్‌విఎన్.శర్మ, సిర్రా నరసింహమూర్తి, తోటపల్లి సత్యనారాయణ, తలిపూరి బుల్లబ్బాయి, గుత్తుల రంగారావు, కె.సత్యనారాయణ, కె.జయరాజు, బొర్రా ధర్మారావు, గెద్దాడ త్రిమూర్తులు, కరుటూరి రాధమ్మ, రాపాక సత్యనారాయణ, సిర్రా విఘ్నేశ్వరుడు, పి.సత్యనారాయణ, కొండేటి రాఘవులు, బి. సత్యనారాయణ, ఉన్నమట్ల పద్మారావు, గ్యాస్ రైస్‌మిల్లు జట్టు కార్మికులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం నుంచి తణుకు వెళ్లే రోడ్డులో జువ్వలపాలెం వద్ద ఆర్‌టిసి బస్సు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు, మృతుని బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు షేక్ బాజీ (45) స్థానిక 16వ వార్డు జూలపాలెంలో తాపీమేస్త్రీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య షేక్ మస్తాన్ బీబి, కుమార్తె షేక్ ఆగార్, కుమారుడు షేక్ రహీమ్ ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు జువ్వలపాలెం వద్ద డివైడర్ దాటుతుండగా రావులపాలెం డిపోకు చెందిన బస్సు రావులపాలెం నుంచి నుండి తాడేపల్లిగూడెం వైపు రాంగ్ రూట్లో వస్తూ ఢీకొట్టడంతో షేక్ బాజీ తలకు తీవ్ర గాయమైంది. స్థానికులు వెంటనే స్పందించి తాడేపల్లిగూడెం 108కు ఫోన్‌చేయగా అంబులెన్స్ తణుకులో ఉందని రావడానికి సుమారు గంట పడుతుందని చెప్పడంతో ఆటోలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆసుపత్రి వైద్యులు మృతుడు బాజీని పరీక్షించి చనిపోయినట్లుగా తెలిపారు. పట్టణ పోలీసులు కేస నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించినట్లు తెలిపారు.

ప్రకటన

నా క్లయింటు లేటు పదిలం అప్పారావు గారి భార్య సత్యవతి గారి యొక్క దత్తత కుమారుడు అయిన శివ రంజిత్ కుమార్ గారి సంజాయిషి పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా...

ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని నా క్లయింటు యొక్క దత్తత తల్లి గారైన పదిలం సత్యవతి గారు నా క్లయింటుకు దఖలు పరచి అందుకు నిదర్శనంగా నా క్లయింటు పేరుతో ఒక దఖలు దస్తావేజు వ్రాసి దానిని శ్రీ ఏలూరు జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 2372/2010రుగా ది. 27-03-2010న రిజిష్ట్రీ చేసియున్నారు. ఆ లగాయితు నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని స్వాధీన పరచుకొని, తన సర్వ, సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. సదరు పైన తెలిపిన దస్తావేజుకు సంబంధించి రెండు ఒరిజినల్ లింకు దపావేజులు అనగా దస్తావేజు నెం. 660/1966రు, ది.14-02-1966 మరియు దస్తావేజునెం. 2944/1965 ది.02-07-1965 (రెండు దస్తావేజులు ఏలూరు రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిష్ట్రీ కాబడినవి) గతంలో నా క్లయింటు వద్ద గైరవీలు కాబడినవి. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ దిగువ తెలిపిన చిరునామాకు అందచేయగలరు. అలా కాకుండా సదరు దస్తావేజుల పై ఎవరైన ఎటువంటి లావాదేవీలు జరిపిన యెడల అవి చెల్లనేరవు. అట్టి వారి పై నా క్లయింటు చట్ట పరమైన చర్యలు తీసుకొనెదరు. సదరు దస్తావేజులను నా క్లయింటు ఎటువంటి అన్యక్రాంతం చేసి యుండలేదు. సదరు ఆస్తి పై నా క్లయింటుకు మాత్రమే సర్వ సంపూర్ణ హక్కులు కలవు.

షెడ్యూలు ఆస్తి

ఏలూరు జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ఏలూరు మండలం, గూడ్సు షెడ్డు రోడ్డు, పాండురంగాపురం, మున్సిపల్ 'డి' వార్డు, సర్వే నెం. 61/14, 61/15, 64/9రు దాఖలా చ.గ. 202లు, అందు డోరునెం.21-3-80కు గల గ్రౌండు. ఫస్టు ఫ్లోర్ ఆర్.సి.సి. డాబా ఇంటికి హద్దులు:
1వ ప్రతి : తూర్పు: దిగువ 2వ ప్రతి, దక్షిణం: గూడ్స్ షెడ్డు మెయిన్‌రోడ్డు, పడమర: హాజీజ్ గారి వారసుల ఇల్లు, ఉత్తరం: శివరంజిత్ కుమార్ ఆస్తి
పై హద్దుల మధ్య గల చ.గ. 202లు స్థిరాస్తి వివేశన స్థలమున్నూ, మరియు అందలి ఆర్.సి. డాబా ఇల్లు.
2వ ప్రతి: సర్వే నెం. 64/PT. దాఖలా చ.గ. 70లు స్థలంలో గల డాబా ఇంటికి హద్దులు: తూర్పు : మనుబోలు వెంకన్న గారి

విద్యార్థులు మంచి అలవాట్లు చేసుకోవాలి

పాలకొల్లు :విద్యార్థులు మంచి అలవాట్లు చేసుకోవాలని జివిఎస్‌విఆర్ఎం మున్సిపల్ హెచ్ఎం రాయపూడి భవానీ ప్రసాద్ తెలిపారు. పాఠశాలలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా డ్రగ్ దుర్వినియోగానికి వ్యతిరేకంగా సోమవారం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు.

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.488/2020
బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్, బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
కొండేటి ఉదయ్‌కుమార్ మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1 : Kondeti Uday Kumar, S/o.Rama Rao, H/M, A.a.40 Yrs, Agriculture, Gaggiparru, Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2 : Vemula Surya Vamsidhar, S/o.Chandrasekhar, H/M, A.a.41 Yrs, Agriculture, Gaggiparru, Elamanchili Mandal, W.G., A.P.
పై నంబరు దావాలో ప్రతివాదు లయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.21.08.2024వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును. (శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
CH.Durga Poornima
Advocate, Eluru.
Cell: 7386441140

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.473/2020
బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్, బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
కట్టా నాగరత్నం మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1 : Katta Naga Ratnam, W/o.Surya Prakash, H/M, A.a.64 Yrs, Agriculture, Gaggiparru, Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2 : Vemula Rajeswara Rao, S/o.Venkataratnam, H/M, A.a.54 Yrs, Agriculture, Gaggiparru, Elamanchili Mandal, W.G., A.P.
పై నంబరు దావాలో ప్రతివాదు లయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.21.08.2024వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును. (శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
CH.Durga Poornima
Advocate, Eluru.
Cell: 7386441140

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.485/2020
బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్, బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
కొండేటి వాణి మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1 : Kondeti Vani, W/o.Sinivasa Rao, H/FM, A.a.48 Yrs, Agriculture, Gaggiparru, Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2 : Vemula Srinivas, S/o.Bhaskara Rao, A.a.50 Yrs, H/M, Agriculture, D.No.22-5-8, Bangaruvari Cheruvu Gattu, Sri Nagar, 14 Ward, Palakollu, Palakollu (M), W.G., A.P.
పై నంబరు దావాలో ప్రతివాదు లయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.21.08.2024వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును. (శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
CH.Durga Poornima
Advocate, Eluru.
Cell: 7386441140

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S.No.467/2020
బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్, బరోడా, ఆలమూరు బ్రాంచి ...వాది
మరియు
ఆరేపల్లి నాగరత్నం మరియొకరు ...ప్రతివాదులు
To.
Defendant No.1 : Arepalli Nagaratnam, W/o.Ranga nadham, H/FM, A.a.56 Yrs, Agriculture, Gaggiparru, Elamanchili Mandal, W.G., A.P.
Defendant No.2 : Pajjuri Ramesh, S/o. Malleswara Rao, A.a.41 Yrs, H/M, Agriculture, Bangaruvari Cheruvu Gattu, Palakollu, Palakollu (M), W.G., A.P.
పై నంబరు దావాలో ప్రతివాదు లయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.21.08.2024వ తేదీకి వాయిదా వేసినారు. కావునా ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును. (శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
CH.Durga Poornima
Advocate, Eluru.
Cell: 7386441140

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం IInd అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.47/2023 in O.S.81/2022
Between:
వానపల్లి రమేష్, S/o.అప్పారావు, బొమ్మిడి (V) ఉంగుటూరు (M) ..DHR
And
అడపా ఆంబోలమ్మ
W/o.ప్రసాద్, ఉంగుటూరు (V/R) M. ...JDR
యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని DHR కు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం పైకోర్టు నందు ది.5-9-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥ల లగాయితూ బహిరంగ వేలం వేయుదురు. కాబట్టి ఆసక్తి గల వారు కోర్టు వేళలలో కోర్టుకు వచ్చి పాట షరతులు తెలుసుకొని పాడుకొనవచ్చును.
షెడ్యూలు :
ప్రస్తుతం ఏలూరు జిల్లా, లోగడ పశ్చిమ గోదావరి జిల్లా, ఉంగుటూరు మండలం, ఉంగుటూరు గ్రామం, తాడేపల్లిగూడెం SRO లో చేరిన ఉంగుటూరు పంచాయతీ R.S.No.1153/3 నందలి 168 చ॥గ॥స్థలం మరియు RCC బిల్డింగుకు డోరునెం.10-70 కి హద్దులు.
తూర్పు: రోడ్డు, **దక్షిణం:**తీడ రాంబాబు గారి స్థలం మరయు యిల్లు (లోగడ కవల పెద్దింట్లు) **పడమర:** కె.విష్ణువర్ధన్ గారి స్థలం (లోగడ మానేపల్లి వారు) **ఉత్తరం:** రోడ్డు. యీ హద్దుల మధ్య 168 చ॥గ॥స్థలం మరియు RCC బిల్డింగు అందలి ఫిట్టింగ్‌లు తలుపులు, ద్వారబంధములు యావత్తు యీజిమెంటు హక్కులతో సహా.. ఫ్రీ ఆఫ్ ఎన్‌కాంబరెన్సెస్ వేలం కాబడును.
DHR విలువ రూ.9,00,000/-లు
అమీనా విలువ రూ.25,00,000/-లు
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వేలం తేది: 05-09-2024
పి.వి.వి.సత్యనారాయణ
తాడేపల్లిగూడెం అడ్వకేటు,తాడేపల్లిగూడెం.
తేది.11-8-2024 సెల్:9346913014

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం Principal Civil Judge (Junior Division) వారి కోర్టులో, తాడేపల్లిగూడెం
O.S.No.498/2023
Between:
Sri Yelamarthi Prakasam ...వాది
And
Sri Tumpati Adhikari
S/o.Thathayya, 5th No. Road, Santhi Nagar, Eluru, Eluru Dist. ...ప్రతివాది
పై నెంబర్ దావా గ్రంథంలో శ్రీకోర్టు వారు ప్రతివాదికి కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను సమన్లు పంపినప్పటికినీ తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున Order 5 Rule 20 CPC ప్రకారం ప్రతివాదికి నోటీసు అమలు నిమిత్తం ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా అమలు చేయమని ఆర్డర్ చేసినందున పై కోర్టు వారి ఎదుట **ది.30-8-2024** సంవత్సరం తేదీన ఉదయం 10.30 ని॥లకు పైకోర్టులో హాజరు అయ్యి ఆక్షేపణలు ఉన్నయడల తెలియ పరచవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయటం అయినది.
Tadepalligudem **Thota Rambabu**
Dt.09-08-2024 Advocate,
Tadepalligudem
Cell: 9848377437